# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 22 మే, 2026 | పేజీలు : 08


### ఎండల నుండి ఉపశమనం కల్పించేందుకు వాటర్ బస్‌స్టాప్‌లు



మెయిన్‌లో

# త్రివేణి సంగమ తీరాన పుష్కర స్నానాలు



మెయిన్‌లో

### మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లను
## సాఫీగా నిర్వహించాలి: కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామటౌన్:** మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లను సాఫీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై జేసి బెన్షాలోమ్‌తో కలిసి కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 20953 మంది రైతుల నుంచి 121063 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా అందులో ఇప్పటికే 114484 మెట్రిక్ టన్నులను మిల్లులకు తరలించడం జరిగిందన్నారు. అలాగే 17180 మంది రైతుల ఖాతాలలోకి రూ.211 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో కొనసాగుతున్న మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు భాస్కర్, చంద్రశేఖర్, కోండరాములు, రామకృష్ణ, నూరుద్దీన్, హతిరామ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని మండలాల వారీగా సమీక్షిస్తూ స్లాబ్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను తుది దశకు తీసుకురావాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు మాతృనాయక్, రంగారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

### ఘన నివాళులు అర్పించిన డిసిసి అధ్యక్షులు, ఎంపి, ఎమ్మెల్యేలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** భారతదేశ ఆధునిక సాంకేతిక విప్లవ పితామహుడు, దేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ నివాళులర్పించే కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గౌరవ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నాయకులంతా రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, దేశానికి ఆయన చేసిన త్యాగాలను, సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువతకు ఓటు హక్కు కల్పించడంతో పాటు, ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి భారత ముఖచిత్రాన్ని మార్చిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త దేశ సేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి గారు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా కమిటీ నాయకులు, నాయకురాళ్ళు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

**ఎంజీఎం సర్కిల్‌లో నివాళులు అర్పించిన ఇనగాల**

డీసీసీ కార్యాలయ కార్యక్రమం అనంతరం, వరంగల్ ఎంజీఎం సర్కిల్‌లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు అయ్యూబ్ అలీ, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## నూతన ఎంపిడిఒకు సన్మానం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన లావణ్యను బీజేపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు ఆమెకు శాలువా కప్పి పూలమాలలతో శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపి అధికార ప్రతినిధి సోమిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాజు, నాయకులు గణేష్, చంద్రమౌళి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలను కాల్చవద్దు

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: రైతులు వరి పంటను యంత్రాలతో కోస్తున్నారని, వరికొయ్యలను తగల బెట్టడంతో భూమి సారాన్ని కోల్పోతుందని అదేవిధంగా పశువులకు కావాల్సిన పశుగ్రాసం తగ్గడం వలన పశువుల సంఖ్య తగ్గుతుందని పక్కన ఉన్న గ్రామాలకు మంటలు వ్యాపించి ఆస్తినష్టం జరుగుతుందని కావున పంట అవశేషాలను కాల్చవద్దని వర్ధన్నపేట సీఐ కొమ్మూరి శ్రీనివాసరావు రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎట్టి పరిస్థితులలోను వరి కొయ్యలను తగలబెట్టవద్దని తెలిపారు. ఖరీఫ్, రబీలో వరి పంటను సాగు చేసిన తర్వాత ఇలా చేయడం వలన పర్యావరణానికి, మట్టికి తీరని నష్టం వాటిల్లుతుందని వాయు కాలుష్యం కూడా పెరుగుతుందన్నారు. కాల్చడం వలన నేలలో ఉండే నత్రజని వంటి ముఖ్య పోషకాలు తగ్గిపోవడంతోపాటు పంటలకు మేలు చేసే సూక్ష్మ జీవులు, మిత్ర పురుగులు కూడా నశిస్తాయని కావున ఆ పద్ధతి మానుకోవాలని తెలిపారు.

## దేశానికి రాజీవ్ చేసిన సేవలు చిరస్మరణీయం

ప్రజాపక్షం/కొడకండ్ల: మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి, సాంకేతిక రంగ పురోగతికి, యువతకు అవకాశాలు కల్పించడంలో రాజీవ్ గాంధీ చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మమత సతీష్, నాయకులు, ఏఎంసీ డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర్లు, డీసీసీ అధికార ప్రతినిధి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### పాలకుర్తిలో

ప్రజాపక్షం/పాలకుర్తి: మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మార్కెట్ చైర్ పర్సన్ లావుడ్య మంజుల భాస్కర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. రాజీవ్ గాంధీ హయాంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీనివాస్, లోనె శ్రీనివాస్, బాలాజీ, నాయకులు కుమార్, శ్రీనివాస్, రమేష్, భాస్కర్, రాఘవరావు, యాక సోమయ్య, కిరణ్, సంపత్, ప్రభాకర్, సోమయ్య, యాకయ్య, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడమే ప్రభుత్వ లక్ష్యం



ప్రజాపక్షం/వేలేరు: తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం వేలేరు మండలకేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి అధ్యక్షతన జరిగిన గ్రామీణ క్రీడా వారోత్సవాల సంధర్భంగా కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅథిధిగా ఎంఆర్ఒ కోమి, ఎంపిడిఒ అనిల్‌కుమార్, ఎంఇఒ చంద్రమౌళి, ఎస్ఐ ఎ సురేష్ హాజరై మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికే గ్రామాలలో పలురకాల క్రీడలను నిర్వహించడం జరుగుతోందని అన్నారు. క్రీడలు శారీరక ధృడత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెపొందిస్తాయని క్రీడాకారులు క్రీడలలో భావోద్వేగాలను ప్రేరేపించకుండా సోదర భావంతో ఆటలు ఆడాలని క్రీడలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. కార్యక్రమంలో ఎపిఒ విజయ, గ్రామపంచాయితీ కార్యదర్శి సంపత్, పిఇటీలు, క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు...**

వేలేరు మండలకేంద్రంలో మాజీప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు అశోక్,మనోజ్,శ్రీనివాస్,అరుణ,సాంబయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతోనే మల్లికుదుర్ల గ్రామఅభివృద్ధి



ప్రజాపక్షం/వేలేరు: స్టేషన్ ఘన్‌పూర్ ఎంఎల్‌ఏ కడియం శ్రీహరి సహాయసహకారాంతోనే మల్లికుదుర్ల గ్రామం అభివృద్ధి చెందుతోందని గ్రామమాజీసర్పంచ్ గోదల రాజిరెడ్డి అన్నారు. బుధవారం వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలోని కమ్యూనిటీహాల్‌లో గ్రామశాఖ అధ్యక్షుడు తెల శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన గ్రామకాంగ్రేస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅథిధిగాహాజరై మాట్లాడారు. ఈసంధర్భంగా మాజీసర్పంచ్ గోదల రాజిరెడ్డి, మాజీ ఎంపిపి కాంగ్రేస్ పార్టీ జిల్లా కార్యదర్శి రవీందర్‌యాదవ్, మాజీఎంపిటిసి బాల్లె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మల్లికుదుర్ల గ్రామంలో రూ.3,34,00,000(మూడు కోట్ల ముప్పై నాలుగు లక్షల) రూపాయలతో వివిధరకాల అభివృద్ధి పనులు చేయడం జరిగిందని రాబోయే రోజులలో గ్రామంలో ఇంకా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడమేకాకుండా రాబోయే ఎలాంటి ఎన్నికలైనా కలిసికట్టుగా గెలిపించుకోవడానికి ప్రతికార్యకర్త కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.కార్యక్రమంలో తెల శ్రీకాంత్, మాజీసర్పంచ్ గోదల రాజిరెడ్డి, మాజీఎంపిపి బొజ్జ రవిందర్‌యాదవ్, మాజీఎంపిటిసి బాల్లె వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ కత్తి దయాకర్, భగవాన్, మారుపాక రవి, నార్లగిరి రామలింగం, బొజ్జ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వానకొండయ్య గుట్ట మైనింగ్ పర్మిషన్ రద్దు చేయాలి



ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని లకావత్ తండా గ్రామ పంచాయితి పరిధిలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీవానకొండయ్య లక్ష్మి నరసింహ స్వామి స్వయాన కొలువైన క్షేత్రం మైనింగ్ మాఫియా చేతిలో పడి ఉనికి కోల్పోతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను మండల బీఆర్ఎస్ బృందంతో కలిసి ఎర్రబెల్లి మెమోరాండం అందజేసి గుట్టమీద జరుగుతున్న మైనింగ్ పర్మిషన్‌ను రద్దు చేయాలని కోరారు. గుట్ట వద్ద మైనింగ్ పనులు జరిగితే ఆ దేవాలయం ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, శ్రీకాంత్ గౌడ్, మండల అధ్యక్షుడు దయాకర్‌గౌడ్, సుందర్, మల్లేశం, రవి, అర్జున్, మోహన్, రాజు, కృష్ణమూర్తి, మహేష్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి



ప్రజాపక్షం/హసన్‌పర్తి(సీతంపేట) : భారతదేశ సాంకేతిక విప్లవ పితామహుడు, దేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని హసన్‌పర్తి మండలం సీతంపేటలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సీతంపేటలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ పురోభివృద్ధికి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు అందించడానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి

ప్రజాపక్షం/ఆత్మకూరు : ఆత్మకూరు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు.. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవూరి జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జలంధర్ రెడ్డి మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల కేంద్రంలో జరుకున్నామని అన్నారు. రాజీవ్ గాంధీ ఐ. టి రంగాల్లో భారతవనికి పునాదులు వేసిన,అణగారిన బ్రతుకుల్లో వెలుగులు నింపినా ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన మహానేత, భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ అని అన్నారు. ఆ మహనీయునికి ఇదే మా ఘన నివాలులు. అనంతరం పేదలకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### నడికూడలో

ప్రజాపక్షం /నడికూడ : భారతదేశ ఆధునిక సాంకేతిక విప్లవ పితామహుడు,దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నడికూడ గ్రామ పంచాయతీ ఆవరణ యందు ఆయనకు సర్పంచులు నివాళులు అర్పించి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి,దేశానికి ఆయన చేసిన త్యాగాలను, సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మలహల్ రావు మాట్లాడుతూ యువతకు ఓటు హక్కు కల్పించడంతో పాటు,ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి భారత ముఖచిత్రాన్ని మార్చిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు.వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త దేశ సేవలో భాగస్వామ్యం కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పర్నెం మల్లారెడ్డి,సర్పంచులు పెద్ద బోయిన రవీందర్ యాదవ్,భాసిక ఎల్లస్వామి,కొంగంటి తిరుపతి,జగత్ ప్రకాష్,ఉప సర్పంచ్ తరిగొప్పుల సంపత్,సీనియర్ నాయకులు నారగాని ఐలయ్య కుమారస్వామి,అప్పం చేరాలు,రావుల సురేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : సాయిబాబా మందిరం సేవా కార్యక్రమం దైవభక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పేద ప్రజలకు, భక్తులకు ఉచిత వైద్య సేవలు అందించడం తమ మందిర ధర్మకర్తల పూర్వజన్మ సుకృతమని సాయిబాబా మందిర ధర్మకర్త నిమ్మల శ్రీనివాస్ పేర్కొన్నారు.గురువారం హనుమకొండ కాకతీయ ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని మందిర చైర్మన్ మతుకు మల్లి హరగోపాల్ సూచనల మేరకు, సెక్రటరీ వెయ్యిగండ్ల రమేష్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తుల ఆరోగ్య పరిరక్షణ కూడా సేవలో భాగమేనని తెలిపారు.శిబిరంలో ఆసుపత్రి సిబ్బంది ఆశ, అనిల్‌లు ఆధునిక పరికరాలతో కంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు, సలహాలు అందించారు. సుమారు 76 మంది భక్తులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం విశేషం.ఈ కార్యక్రమంలో మందిర సిబ్బంది సాయి, కృష్ణరాజు తదితరులు పాల్గొని శిబిరం విజయవంతానికి సహకరించారు. ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉమాచారి సాయా భక్తికి ఫిదా..

ప్రజాపక్షం/నడికూడ: నడికూడ మండల పరిధిలోని కంఠాత్మకూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం అలుగోజు అఖిల్ సన్నాఫ్ ఉమాచారి ఆలయంలో వేయడానికి 38,150 రూపాయలతో అవసరమైన గ్రానైట్ రాళ్లు,టైల్స్ తెచ్చి అందించి తల్లి గుడిలో వేశారు.ఉమాచారి సాయ భక్తికి ఫిదా అయి,అమ్మవారి గుడి నిర్మాణంలో భక్తిశ్రద్ధలతో సహకరించిన అలుగోజు అఖిల్,ఉమాచారికి వారి కుటుంబ సభ్యులను అభినందించారు.పోచమ్మ తల్లి ఆశీస్సులు వారి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.

## భక్తులు లేక బోసిపోయిన ఆలయం

ప్రజాపక్షం/కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయంలో గురువారం అట్టహాసంగా ప్రారంభమైన తొలి రోజు సరస్వతీ అంత్య పుష్కరాలలో భక్తుల రాక నామమాత్రంగా ఉంది. ఈ సందర్భంగా ఆలయంలోని క్యూలైన్లు భక్తులు లేక బోసిపోయాయి. ఎండల తీవ్రత కారణంగా పుష్కరాలలో భక్తుల తాకిడి తగ్గిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

## పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య



**ప్రజపక్షం/మంగపేట:**మండలంలో గురువారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధన సరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మంగపేట మండల కేంద్రం లోని వైస్సార్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించిన భారత రత్న మాజీ ప్రధాన మ ంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమంను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య హాజరై మాట్లాడు తూ, ఈ భారత దేశానికి రాజీవ్ గాంధీ కుటుంబం చేసిన సేవ త్యాగం వెలకట్టలేనిది రాజీవ్ గాంధీ 19 44 ఆగస్టు 20 వ తారీకు న ముంబాయ్ లో జన్మించా రు వారు 1981 లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు తల్లి ఇందిరా గాంధీ 1984 లో హత్యకు గురి కాగా అనంతరం వచ్చిన ఎన్నికల్లో రాజీవ్ గాంధీ ఆధ్వర్యం లో భారీ విజయం సాధించి అత్యంత పిన్న వయసులో భా Zరత దేశ ప్రధాన మంత్రి అయ్యి చరిత్రలో నిలిచా రు. అదే విధంగా అయన పరిపాలనలో ఎన్ని చారిత్రా త్మక మైన నిర్ణయాలు తీసుకొని అయన పాలనాలో ట్రెండ్ సృష్టించారు యువత ఓటింగ్ వయోపరిమితి 21 సంవత్సంర నుండి 18 సంవత్సరకు తగ్గించి లక్ష లాది యువత కు ఓటు హక్కును కల్పించారు. నవోద య జవహర్ విశ్వ విద్యాలయంలు స్థాపించారు. గ్రామ స్థాయి నుండి పంచాయతీరాజ్ వ్యవస్థ ను బలో పేతానికి కృషి చేసిన ఘనత రాజీవ్ గాంధీది రాష్ట్రల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్రలను సంబందాలకు సిప ర్సు చేశారు. ఐటీ రంగానికి పునాది వేసి టెలీ కమ్యూ నికేషన్ రైల్వే రిజర్వేషన్ కంప్యూటీకరణ చేసిన నాయ కులు రాజీవ్ గాంధీ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో గొప్ప గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దురదృష్టకరంగా 1991 మే 21 వ తారీకు నాడు శ్రీ పెరంబుదూర్లో ఎన్నికల ప్రచారంలో మహిళా ఆత్మహుతి దాడికి గురై 46 సంవత్స రాలకే మరణించారు. అయన మరణంతరం భారత దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న ఇచ్చారు. అ యన రాజకీయ వారస త్వంగా రెండు సార్లు అయన తెలంగాణ తల్లి సోనియామ్మ కు ప్రధాన మంత్రి గా అవకాశం లభించిన తృణ ప్రాయం గా వదిలేసారు. అదే విధంగా వారికీ కుమారుడు జననేత లోక్ సభ ప్రతి పక్ష నాయకులు రాహుల్ గాంధీ కుమార్తె వయోనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ కలిసి అధికారంలో వు న్నా బీజేపీ ను ఎప్పటికి అప్పుడు వారి తప్పులను చూ పిస్తూ ఒంటెద్దుపోకడలను అడ్డుకట్ట వేస్తూ ప్రజా పక్ష నా పోరాటం చేస్తున్నారు. అని వివరించారు. ఈ కార్య క్రమంలో ఆక రాధాకృష్ణ, వైకుంఠం చెట్టుపెల్లి వెంకటే శ్వర్లు, బడిశా ఆదినారాయణ, పగిడిపెల్లి వెంకటేశ్వ ర్లు, కొమరగిరి సామ్రాజ్యం, చిన్నపెల్లి రాంబాబు, ఎడ్ల నరేష్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు చల్లని తాగునీటి పంపిణీ



**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలంలోని చిన్న కోర్పోల్ గ్రామంలో కొనసాగుతున్న కరువు పనుల వద్ద గ్రామ ప్రజలకు చల్ల ని త్రాగునీరు, అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్, చెరువుముందరి తండా గ్రామ సర్పంచ్ కున్సోత్ మ ంగమ్మ శ్రీనునాయక్, చిన్న కోర్పోల్ గ్రామ సర్పంచ్ బానోతు అనిత భద్రునాయక్, చెరువు ముందరి తండా ఉప సర్పంచ్ మూడు మం గమ్మ రాజేందర్, కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు, గ్రామ పంచా యతీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండల తీవ్రతలో కష్టపడుతున్న కార్మికులకు తాగునీరు, పండ్లు అందించడం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారు తెలిపారు.

# లారీ సంఘం అధ్యక్షుడిగా సమ్మయ్య

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**లారీ సంఘం మం డల నూతన అధ్యక్షునిగా సమ్మయ్యను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు.బుధవారం మండలకేం ద్రంలో లైన్ లారీ యజమానుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షు నిగా రత్న తిరుపతి రెడ్డి కార్యవర్గ సభ్యులుగా దేవేందర్ రెడ్డి,సారయ రాంబాబు,సాయి కుమా ర్‌తో పాటు పలువురు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా తనపైనమ్మ కంతో మండల అధ్యక్షునిగా ఎన్నుకున్న లారీ యజమానులు,డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# పుష్కర పనుల్లో అధికారుల నిర్లక్ష్యం బహిర్గతం



**ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వ రంలో కొనసాగుతున్న సరస్వతీ నది అంత్య పుష్కరాల ఏర్పాట్లలో అధికారుల నిర్లక్ష్యం ఒక్కొక్కటిగా వెలుగు చూస్తుంది. కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన పనుల్లో పర్యవేక్షణ లేకపోవడం నాణ్యత లోపం స్పష్టంగా కనిపిస్తోంది. పుష్కర భక్తుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన నిర్మాణాలే ఇప్పుడు ప్రమాదాలకు కార ణమవుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణ ఘాట్ వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన భారీ టెంట్ అకస్మాత్తుగా కుప్పకూలింది. అదృష్టవ శాత్తూ ఘటన జరిగిన సమయంలో టెంట్ కింద భక్తులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే ఈ ఘటనతో అక్కడికి వచ్చిన భక్తులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. టెంట్ ఏర్పాటు ప నుల్లో నాణ్యత పాటించకపోవడం, సరైన బిగింపులు లేకపోవడమే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన స్వాగత తోర ణం కూడా ప్రమాదకరంగా మారింది. నామమాత్రం గా ఏర్పాటు చేసిన స్వాగతతోరణం స్వల్ప గాలికే అటూ ఇటూ ఊగిసలాడుతోంది. ఏ క్షణమైనా కూలిపోయే పరిస్థితులు ఉండటంతో వాహనదారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహన రాకపోకలు జరిగే ప్రా ంతంలో ఇలాంటి నిర్లక్ష్యం ఏర్పాట్లు చేయడం అధికా రుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ప్రజలు మండి పడుతున్నారు. అలాగే సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన స్వాగత తోరణం ఒక్కసారిగా కుప్పకూలి రోడ్డుపై పడిపోవడం కలకలం రేపింది. ఘటన సమయంలో రహదారిపై భారీ రద్దీ లేకపోవడంతో ప్రమాదం తప్పిన ప్పటికీ, భక్తులు మరియు స్థానికులు తీవ్ర భయాందోళ నకు గురయ్యారు. నాసిరకం నిర్మాణ పనులు, సరైన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడమే ఈ ఘటనకు కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. పుష్కరాల కోసం ఏర్పాటు చేస్తున్న నిర్మాణాల నాణ్యతపై ఈ ఘట నతో మరిన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పుష్క రాల పేరుతో హడావుడిగా పనులు పూర్తి చేశామని చూపించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారే తప్ప, భక్తుల భద్రతపై మాత్రం చిత్తశుద్ధి కనిపించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధి కారులు స్పందించి పనుల నాణ్యతపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భక్తులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# శనగకుంట కూడలి వాగు బ్రిడ్జిని నాణ్యతగా నిర్మించాలి

**ప్రజాపక్షం/మంగపేట :**ములుగు జిల్లా షెడ్యూల్ ఏరియా మంగ పేట మండలంలోని శనగకుంట గ్రామం కూడలి వాగు పై నిర్మి స్తున్న బ్రిడ్జి పనులలో నాణ్యత లోపం ఉంటే ఊరుకునే ప్రసక్తే లేదు అని మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు అన్నారు గురువారం మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ నాయకులతో కూడలి వాగు బ్రిడ్జి పనులను పరిశీలించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ శనగకుంట కూడలి వాగు బ్రిడ్జి పనులలో ఎలాంటి వస్తే శనగకుంట గ్రామస్తులు విద్య వైద్యం వ్యవసాయం బయట పనుల నిమిత్తం వెళ్లడానికి మరో మార్గం లేనందున కూడలి వాగు బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యతలో రాజీ పడ కుండా త్వరగా నాణ్యతగా బ్రిడ్జి పనులను పూర్తి చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, మన్య సీమ జిల్లా ఉపాధ్యక్షులు ఆక తిరుమలరావు, తోలేం సుధాకర్, పెద్దల రాంబాబు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** దేశంలో ఆర్థిక సం స్కరణలకు ఆద్యం పోసిన గొప్ప నాయకుడు స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్ కొనియాడారు. భూ పాలపల్లి జిల్లా కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ అధ్య క్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో రాజీవ్ గాం ధీ 35వ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి జి ల్లా కేంద్రం లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూ లమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ హాజరై మాట్లా డుతూ, రాజీవ్ గాంధీ ఈ భారత దేశంలో అనే కమైనటువంటి సంస్కరణ తీసుకువచ్చి భారతదే శం అభివృద్ధి చెందడంలో ముఖ్యభూమిక పో షించాడని అన్నారు. ఐటీ రంగాన్ని, సాంకేతిక రంగాన్ని టెలికామ్యూనికేషన్ రంగాన్ని తీసుకు వచ్చి భవిష్యత్తులో ఈ మూడు రంగాలు ప్రజ లకు విద్యార్థులకు యువతకు ఎంతగానో ఉప యోగపడతాయని ఉద్దేశంతో రాజీవ్ గాంధీ ముందు చూపుతో ఐటి రంగాన్ని అభివృద్ధి చేశా డని గుర్తు చేశారు. 18 ఏళ్లకే ఓటు హక్కును క ల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని, అంతేకాకుండా స్థానిక సంస్థ ఎన్నికల్లో మహిళ లకు రిజర్వేషన్లు ఉండాలని మహిళలు కూడా పోటీ చేయాలని 33 శాతం రిజర్వేషన్ కల్పించి న నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ఎన్ఎస్‌యు ఐ జిల్లా అధ్యక్షుడు మట్టవాడ సురేష్, కౌన్సిలర్లు శ్రీనివాస్, రాజేష్ స్వామి, రాజు నాయక్, శా రద, పృథ్వి, సహదేవ్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై రైతులు ఆందోళన చెందొద్దు

**ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం:** ధాన్యం కొనుగోలు విషయ ంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావొద్దని రాష్ట్ర ఐటీ, పరి శ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ధాన్యం కొను గోలుపై గురువారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి ప్రతి గింజను కొనుగోలు చేయడానికి కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.రైతులు ఎలాంటి అపో హాలు, ఆందోళనలు పెట్టుకోవద్దని,ప్రభుత్వం పూర్తిస్థాయిలో వారి పక్షాన నిలుస్తుందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా,సకాలంలో జరుగుతుందని మంత్రి తెలిపారు. రైతు లకు ఎలాంటి ఇబ్బందులు అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం చేపట్టిందని ఆయన వివరించారు. రైతుల సం క్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మం త్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టంచేశారు.

# టియుడబ్ల్యుజె ములుగు జిల్లా సహాయ కార్యదర్శి, ఇసి మెంబరుకు సన్మానం

## కన్నాయిగూడెం ఐజేయూ యూనియన్ జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపిన శ్యామ్, మల్లేష్



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు)ములుగు జిల్లా కమి టీని రాష్ట్ర ఐజేయూ యూనియన్ ఇటీవల జిల్లా కేంద ్రంలో నిర్వహించిన ఐజేయూ జిల్లా మహాసభల సంద ర్భంగా నూతన కమిటీ ఎంపిక ప్రక్రియను నిర్వహిం చారు. ఈ సందర్భంగా కన్నాయిగూడెం మండలానికి చెందిన సునార్కని శ్యామ్ ను ములుగు జిల్లా సహాయ కార్యదర్శిగా, సునార్కని మల్లేష్ ను ఈసీ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఐజేయూ యూనియన్ నుంచి ములుగు జిల్లాలో కొత్తగా నియమి తులైనా ఎస్.శ్యామ్ కి, ఎస్.మల్లేష్ కి బుధవారం కన్నా యిగూడెం మండల కేంద్రం లోని రైతు వేదిక ఆవరణ లో(ఐజెయు)మండల కమిటీ సభ్యులు కొయ్యల మహేష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎస్,శ్యామ్ మాట్లాడుతూ జర్నలిజం విలువలు కాపాడుకుంటూ కలిసికట్టుగా ఉంటూ ఐజేయూ జర్నలిస్ట్ యూనియన్ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు తనవంతు కృషి చేస్తానన్నారు, నూతనంగా ఎన్నికైన యూనియన్ సభ్యులకు ఎస్,శ్యామ్ కి ఎస్, మల్లేష్ కి జిల్లా నాయకులు, మండల నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగం దుర్గారావు, వాసంపల్లి మధు కర్, కావిరి చిరంజీవి, గడ్డం రాజబాబు,వాసంపల్లి రమేష్,ఆకుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 46 డిగ్రీల ఎండలో పుష్కర భక్తుల ఏదురీత

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళే శ్వరం సరస్వతి పుష్కర ఘా ట్ వద్ద గరిష్ట ఉష్ణోగ్రత 46 డిగ్రీలు గా నమోదయింది. దీంతో పుష్కర స్నానాలకు వచ్చిన భక్తులు ఎండవే డికి తాళ లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆది పుష్కరాలలో వేసిన ట్లుగా చలువ పందిళ్ళ తీరం మొత్తం వేయకపోవడంతో భ క్తులు విలవిలలాడుతున్నారు. తాగునీటి సౌక ర్యం, టెంట్ల కింద చిరుజ ల్లులు ఏర్పాటు చేసినప్పటికీ పుష్కర ఘాట్ నుంచి నదీ తీరం దూర ంగా ఉండడంతో ఇసుకలో వృద్ధులు, పిల్లలు నడవలేక నానా అవ స్థలు పడ్డారు.

## యాగశాల నిర్మాణానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరి స్వామి దేవాలయంలో నిర్మించిన యాగశాలన నర్సంపేట విశ్రాంత వైద్యాధికారి జాటోతు ఉదయ్‌సింగ్‌ఉషదేవి దంపతులు ఆర్థిక సహాయం అందజేయడంతో గురువారం ప్రారంభించారు . ఈ సందర్భంగా ఉదయ్ సింగ్ దంపతులు శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతి ఒక్కరు దైవాజ్ఞలు పొంది నిత్యం దేవుని సేవలో నిమగ్నలు కావలన్నారు . అనంతరం దేవాలయ కమిటి సభ్యులు పురం బధ్రినాథ్ ,మార్కొండయ్య ,మురికి మనోహర్‌లతో పాటు పూజారి పెందోట మురళీమోహనచార్యులు ఉదయ్‌సింగ్‌దంపతులకు సన్మానం చేశారు .

## మనస్తాపానికి గురై ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/రాయపర్తి:**భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం చెంది ఉరి వేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన మండలంలోని కొలనుపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు, పోలీసుల వివరాల ప్రకారం మండలంలోని కొలనుపలిల్లి గ్రామానికి చెందిన వంగాల సంపత్(30) అనే వ్యక్తి మేస్త్రీ పనిచేస్తూ తరచూ మద్యం తాగుతూ ఉండేవాడు. దీనితో అతని భార్య నగ్మా నీవు మద్యం మానేస్తేనే నీతోని కాపురానికి వస్తానని చెప్పి తన ఇద్దరు పిల్లలు తీసుకొని తన పుట్టింటికి వెళ్ళి పోయింది. దీనితో మనస్థాపానికి గురైన సంపత్ బుధవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో తన పక్క ఇల్లు అయినా పోచమ్మ ఇంటి కిటికీ కి ఒక తాడుతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తండ్రి యాకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠినచర్య లు తప్పవు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** మద్యం సేవించి వాహనాలునడిపితే కఠిన చర్యలు తప్పవని నర్సంపేట టౌన్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపి డ్రంక్ డ్రైవ్ తనిఖిలలో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులకు 3 రోజుల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 1000 రూపాయల జరిమాన, ఇద్దరు వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష తో పాటు ఒక్కొక్కరికి 1000 రూపాయల జరిమానా, ఒక వ్యక్తికి ఒక రోజు జైలు శిక్ష తో పాటు 1000 రూపాయల జరిమానాను నర్సంపేట ప్రిన్సిపల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎండి యూసుఫ్ విధించినట్లు తెలిపారు. మదర్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిలో నర్సంపేట మండలంలోని దాసరిపల్లి గ్రామానికి చెందిన పోతరాజు వెంకటయ్య, కమ్మపల్లి గ్రామానికి చెందిన తప్పట్ల రాజు అలియాస్ రమేష్, నర్సంపేట పట్టణానికి చెందిన వేముల సురేష్, అంజనపెల్లి వీరస్వామిలు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టు పడ్డారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన పై ప్రిన్సిపల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎండి యూసుఫ్ముఒదు వెయ్యిరూపాయల జరిమానాతోపాటు జైలు శిక్షణకు కూడా వి ధించారని, ఆ ఆరుగురిని మహబూబాబాద్ జైలుకు తరలించడం జరిగిందని సిఐ తెలిపారు.

## డిజిటల్ పద్ధతిలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** డిజిటల్ పద్ధతిలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని అధిక సంఖ్యలో పార్టీ సభ్యత్వం తీసుకోవాలని బిఆర్ఎస పార్టీ రాష్ట్ర సినియర్ నాయకులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నా రు. నర్సంపేట పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డిజిటల్ పద్దతిలో సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని, నర్సంపేట నియోజకవర్గ సభ్యత్వం నమోదు కార్యక్రమం పరిశీలకులుగా మాజీ ఎమ్మెల్యే ముతిరెడ్డి యాదగిరి రెడ్డి నియామకం చేపట్టారన్నారు. త్వరలో ప్రతి బూత్ కు ఇద్దరి చొప్పున 283 బూత్ లకు ఇన్చార్జిల నియామకం చేపట్టడం జరుగుతుందని, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో కోఆర్డినేషన్ కమిటీల ఏర్పాటు, డిజిటల్ సభ్యత్వం పై బూత్ ఇన్‌చార్జిలకు త్వరలో శిక్షణ తరగతులు చేపట్టడం జరుగుతుందని, సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త క్రియాశీలకంగా పని చేయాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమం అనంతరం గ్రామ ,మ ండల, జిల్లా కమిటీల ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు,బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ జరుగుతుందన్నారు.

## సాంకేతిక రంగం అభివృద్ధి చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ

### ఎంజిఎం జంక్షన్‌లో నివాళులు



**ప్రజాపక్షం/ఖిలావరంగల్:** వరంగల్ నగరంలోని ఎం జిఎం కూడలిలో మాజీ ప్రధాని దివంగత నేత స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, వరంగల్ మాజీ మేయర్ గుండు సుధారాణి, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షుడు తుల రవి, ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షుడు రవీందర్ నాయక్, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమ లక్ష్మి , మహిళా అధ్యక్షురాలు బంక సరళ, బిసి సెల్ అధ్యక్షుడు వరుస తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ నగర అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, కరాటే ప్రభాకర్, వై భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్గొండ రమేష్, కోదాటి అనిల్, కమాలుద్దీన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి దశాదిశా, సాంకేతిక రంగం అభివృద్ధి చేసిన మహనీయుడు రాజీవ్‌గాంధీ అని ఆయన సేవలను కొనియాడారు.

## భక్తుల పాలిట కల్పతరువు.. శాయంపేట దోనగుట్ట క్షేత్రం



**ప్రజాపక్షం/ హనుమకొండ:** శాయంపేట లో పచ్చని ప్రకృతి ఒడిలో, ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో కొలువై ఉన్న పురాతన పుణ్యక్షేత్రం శాయంపేటలోని దోనగుట్ట. అనాదిగా పూజలందుకుంటున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, సకల శుభాలను ప్రసాదించే కనక మహాలక్ష్మి అమ్మవారు ఇక్కడ స్వయంభువులుగా విరాజిల్లుతున్నారు. ఒకప్పుడు సామాన్యమైన గుట్టగా ఉన్న ఈ ప్రాంతం, నేడు భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా ప్రసిద్ధి చెందింది. ఆధ్యాత్మికతకు, ప్రకృతి రమణీయతకు ఈ క్షేత్రం పెట్టింది పేరు.

**పురాతన వైభవం.. నేటి ఆధ్యాత్మిక శోభ**

పురాతన కాలం నుంచి ఈ దోనగుట్టకు ఎంతో విశిష్టత ఉంది. పూర్వం మునులు, సిద్ధులు ఇక్కడ తపస్సు చేశారని స్థల పురాణం చెబుతోంది. గుట్టపైకి అడుగుపెట్టగానే ప్రశాంతమైన వాతావరణం, పచ్చని చెట్లు భక్తుల మనసుకు ఎంతో ఉల్లాసాన్ని, ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతాయి. ఇక్కడికి వచ్చి ఏది కోరుకున్నా తప్పక నెరవేరుతుందన్నది భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**గురువారం సందడి.. అమ్మవారికి చీరల బహుకరణ**

దోనగుట్టపై కొలువైన కనక మహాలక్ష్మి అమ్మవారు భక్తుల పాలిట కల్పవల్లి. ముఖ్యంగా ప్రతి గురువారం ఇక్కడ జరిగే పూజలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. తమ కోరికలు నెరవేరిన భక్తులు, ) భక్తిశ్రద్ధలతో చీర బహుకరణ (చీరలు సమర్పించడం)చేస్తారు.దీంతో ప్రతి గురువారం ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ, పండుగ వాతావరణాన్ని తలపిస్తుంది.

## ఎండ తీవ్రతపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** వేసివి కాలంలో ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి పిబి అచార్య సూచించారు . గురువారం విలేకరులతో మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతలతో వడదెబ్బ ,డిహైడ్రేషన్ ,అలసట వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున కొన్ని జాగ్రత్తలు తప్పని సరిగా తీసుకోవాలన్నారు . ఉదయం 11 గంటల నుండి మదాహ్నం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని తెలిపారు . బయటకు వెళ్లేటప్పుడు టోపి , తువాలు గోడుగు ఉపయోగించాలని ,ఎక్కువగా నీరు ,మజ్జీగ ,కొబ్బరినీరు ,నిమ్మరసం వంటి ద్రవ పదార్థలు తీసుకోవాలన్నారు . శరీరానికి తేలికగా ఉండే పత్తి దుస్తులు ధరించి ,జిన్న పిల్లలు ,వృద్ధులు ,ఎండలో ఎక్కువ సేపు తిరగకుండా జాగ్రత్త పడాలన్నారు . కార్లలో లేదా మూసివేసిన గదుల్లో పిల్లలను ఒంటరిగా వదిలి వేయకుండా జాగ్రత్త పడాలని ,వేడి ఎక్కువగా ఉన్న సమయంలో కూలీలు ,రైతులు మధ్యలో మధ్యలో విశ్రాంతి తీసుకోవాలన్నారు . శరీరంలో నీరసం ,తలనొప్పి వాంతులు ,జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు .వడదెబ్బకు గురైతే వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి నీరు ఇవ్వాలని ,పరిస్థితి విషమిస్తే ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు . ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే తప్ప ఎండ తీవ్రత ప్రభావాన్ని తగ్గించుకోవచ్చుని తెలిపారు .

## ఆస్తి వివాదంలో ఉద్రిక్తతత.. వృద్ధురాలిపై దాడి...

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఆస్తి వివాదంలో ఉద్రిక్తతత నెలకొనడంలో వృద్ధురాలిపై దాడిచేసిన సంఘటన నర్సంపేట మున్సిపల్ పరిధిలోని నాగుర్లపల్లిలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నర్సంపేట పట్టణంలోని నాగుర్లపల్లి గ్రామానికి చెందిన మచ్చిక లక్ష్మీ(65) అనే వృద్ధురాలితో ఆమె కోడలికి కుటుంబ ఆస్తి విషయంలో గతకొంతకాలంగా గొడవలు జరుగుతునున్నాయి. ఈ క్రమంలో జరిగిన వాగ్వాదం తీవ్రరూపం దాల్చి పరస్పర తోపులాటకు, అనంతరం వృద్ధురాలిపై దాడికి దారితీసినట్లు స్థానికులు తెలిపారు. దాడిలో లక్ష్మి కి గా యాలు కావడంతో కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిసింది. ఘటనపై బాధితురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దరావృప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఐటి, టెక్నాలజీ రంగాలకు ఊపిరి పోసిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. యువతకు ఆదునిక విద్యా అవకాశాలు కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు చల్ల విష్ణు రెడ్డి, యూత్ కాంగ్రెస మండలాధ్యక్షుడు చల్ల విష్ణు రెడ్డి, ఓబిసి జిల్లా నాయకులు రాచకొండ రఘు, రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, పిఏసిఎస్ నెక్కొ ండ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దొడ్డ విజయ్, పలువురు కాంగ్రెస్ నాయకులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంట అవశేషాలను కాల్చవద్దు



**ప్రజాపక్షం/రాయపర్తి:**పంట అవశేషాలను కాల్చవద్దని, వరి కొయ్యలను తగలబెట్టడం వలన భూమి సారాన్ని కోల్పోతుంది. అదేవిధంగా పశువులకు కావాల్సిన పశు గ్రాసం తగ్గడం వలన పశువుల సంఖ్య తగ్గిపోవడం, పక్కనే ఉన్న గ్రామాలకు మంటలు వ్యాపించి ఆస్తి నష్టం జన నష్టం కలగడ ం జరుగుతుందని గురువారం సిఐ కొమ్మూరి శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోత మిషన్‌తో పంటను కోసే సమయంలో పైకి కోయడం ద్వారా వరి కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయని అవసరం ఉన్న రైతు లు గడ్డిని తీసుకెళ్తున్నారు. మరికొంత మంది అక్కడే వది లేస్తున్నారని అన్నారు. దీనితో దున్నే సమయంలో పైకి కోయడం ద్వారా వరికొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయని అవసరం ఉన్న రైతులు గడ్డిని తీసుకెళ్తున్నారు. మరికొంత మంది అక్కడే వదిలేస్తున్నారని అన్నారు. దీనితో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డు వస్తాయని రైతులు వరి కొయ్యలను తగలబెడుతున్నారు. దీని వలన నష్టం జరిగే అవ కాశం ఉంటుందని రైతులు ఎట్టి పరిస్థితుల్లో వరి కొయ్యలను తగలబెట్టవద్దని రైతులను కోరారు. ఖరీఫ్ లేదా రబిలో వరి పంటను సాగు చేసిన తర్వాత ఇలా చేయడం వలన పర్యావరణానికి మట్టికి తీరని నష్టం వాటిల్లుతుదని అన్నారు. వరి సాగు చేసే ప్రాంతాల్లో ఎక్కువశాతం రైతులు ఈ పద్దతిలో పాటించడం ద్వారా వాయు కాలుష్యంతో పాటు మట్టికి కూడా నష్టం వాటిల్లుతుందని తెలిపారు. కొత్త పంటల సాగుకు సిద్దం చేసే పనుల్లో రైతులు బిజీగా ఉన్నారు. అయితే ఈ క్రమంలో పొలాల్లో మిగిలిపోయిన పత్తి కట్టె, వరి, మొక్కజొన్న కొయ్యలను రైతులు నిప్పు పెట్టి కాల్చడం ఆందోళన కలిగిస్తోందన్నారు. రైతులకు ఇది తక్కువ ఖర్చుతో త్వరగా పూరయ్యే మార్గంలా కనిపిస్తున్నప్పటికీ, దీని వెనుక దాగి ఉన్న ప్రమాదాలు మాత్రం తీవ్రగా ఉన్నాయని ఆయన హెచ్చరించారు. కానీ అదే మంట భూమి భవిష్యత్తును నెమ్మదిగా నాశనం చేస్తోందని ఆయన అన్నారు. పంట అవశేషాలను కాల్చడం వలన నేలలో ఉండే నత్రజని వంటి ముఖ్య పోషకాలు తగ్గిపోవడంతో పాటు, పంటలకు మేలు చేసే సూక్ష్మ జీవులు, మిత్ర పురుగులు కూడా నశిస్తున్నాయని తెలిపారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం



ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండలం బిక్యతండాకు చెందిన సబావత్ సర్దార్ అనారోగ్యం కారణం వల్ల మృతిచెం దడం జరిగింది. ఆ విషయాన్ని తండావాసుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవ కులు, తాజా మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్ గుప్తా ఆ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. అన్ని వేళలా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తండా సర్పంచ్ విజయ్‌నా యక్, ఉపసర్పంచ్ సుమన్‌నాయక్, గ్రామక మిటి అధ్యక్షులు మోహన్‌నాయక్, సురేష్‌నా యక్, రాజేందర్‌నాయక్, తండా వాసులు ఉన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

### అవయవ దానంతో ఐదుగురికి పునర్జన్మ



ప్రజాపక్షం/అల్లాదుర్గం: మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం ముప్పారం గ్రామానికి చెందిన రామోజీ పల్లి సత్యనారా యణ (39) అదే గ్రామా నికి చెందిన షరీఫ్ తో కలిసి ద్వి చక్ర వాహ నంపై వెళ్తున్న క్రమంలో సదాశివపేట సమీపంలో వెనకాల నుంచి కారు ఢీ కొట్టింది. వీరికి తీవ్ర గాయాలు కావ డంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ దావకా నకు తరలించారు. సత్యనారాయణ తలకు బలమైన గాయం అయ్యి రెండు రోజులు చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.సత్యనారాయణ మృతితో కుటుంబ సభ్యులు పుట్టేడు దుఃఖంలో ఉండి కూడా అవ యవాల ను దానం చేసి ఐదు మంది ప్రాణా లను కాపాడారు. సత్యనారాయణ బాడీ నుంచి కిడ్నీలు, కళ్ళు, లివర్ లను సేకరించి ఐదు మందికి అమర్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



ప్రజాపక్షం/పాపన్నపేట: మండల పరిధిలోని కొత్తపల్లికి చెందిన దుర్గా దాస్ కుమారుడు వివాహం అనంత పద్మనాభ స్వామి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, మండల నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కుమ్మరి జగన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్, శ్రీనాథ్ రావు, నాయకులు సోములు,సాయిలు, మల్లేశం, అంజి రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



ప్రజాపక్షం/నర్సాపూర్: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం నర్సాపూర్ లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కాంగ్రెస్ నాయకులు రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా హత్నూర మండలం దౌల్తాబాద్ చౌరస్తాలో భారతరత్న, మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనం తరం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనే యులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రాజి రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మి రాజు యాదవ్ ల తో పాటు కాంగ్రెస్ శ్రేణులు అందరూ కలిసి నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ దేశ సమగ్రత, శాంతి, ప్రజాస్వామ్య విలువల పరి రక్షణ కోసం జీవితాన్ని అంకితం చేసిన నాయకుడని స్మరించుకున్నారు. రాజీవ్ గాంధీ గారి వర్ధంతిని దేశవ్యా ప్తంగా ఉగ్రవాద వ్యతిరేక దినం"గా పాటిస్తున్న సంద ర్భంగా ప్రతి భారతీయుడు హింసకు వ్యతిరేకంగా, శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని పరిరక్షించాలని అన్నారు. ప్రజల సంక్షేమమే అసలైన రాజకీయమని నమ్మిన రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించడం ప్రతి కాంగ్రెస్ కార్య కర్త బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపాల్ చైర్మెన్ లక్ష్మి రాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్,జిల్లా కార్యదర్శి రవీందర్ యాదవ్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, హత్నూర మండలం అధ్యక్షులు కృష్ణ, రెడ్డిపల్లి సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్, దాడిగా నరేష్,శివ గౌడ్, సుధీర్ కుమార్ గౌడ్, ఆంజనేయులు, నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 90 నిమిషాల్లో దొంగను పట్టుకున్న పోలీసులు

### రూ.4లక్షల బంగారం రికవరీ



ప్రజాపక్షం / హుస్నాబాద్ : హుస్నాబాద్ పట్టణంలో బస్టాండ్ సమీపంలోని రెడ్డి కాలనిలో ఒంటరి మహిళ నుండి ఎంతో చాకచక్యంగా కొట్టేసిన రెండున్నర తూలాల పుస్తెలతాడును 90 నిమిషాల్లో పట్టుకుని దొంగ నుండి రిక వరి చేసి శెభాష్ అనిపించుకున్నారు హుస్నాబాద్ పోలీ సులు. ఎసిపి సదానందం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో వివరాలను వెల్లడించారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని బస్టాండ్ సమీపం లోని రెడ్డి కాలనిలో నిందితుడైన ఆల్లెపు కృష్ణ అనే వ్యక్తి ఐలేని లక్ష్మి 70 సంవత్సరాల మహిళ ఇంటికి వచ్చి నీకు నెలకు పెన్షన్ ఎంత వస్తుందని ఆడిగి నీకు రూ.4 వేల పెన్షన్ ఇప్పిస్తానని నమ్మించి మాటల్లో పెట్టి, బ్యాంకులో ఫోటో దిగుటకు పుస్తెల తాడు అడిగి తీసుకుని అక్కడి నుండి ఉడాయించాడు. వెంటనే బాధితురాలు పోలీసు లకు ఫిర్యాదు చేసింది. హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి తమ సిబ్బందితో అప్రమత్తమై సిసి కెమెరా ఫుటేజ్ ఆధా రంగా సిసిఎస్ ఎస్ఐ పెండ్యాల దేవేందర్ బృందం రంగం లోకి దిగి 90 నిమిషాల్లో బస్టాండ్ వద్ద నిందితుడైన ఆల్లెపు కృష్ణను పట్టుకున్నారు. గతంలో 86 దొంగతనం కేసుల్లో నిందితుడని ఎంతో చాకచక్యంగా దొంగను పట్టుకుని అదుపులోకి తీసుకుని రెండున్నర తులాల బంగారపు పు స్తెలతాడుని రికవరి చేశామని ఎసిపి సదానందం తెలిపా రు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఎస్ఐ దేవేందర్, రవిందర్, తిరుపతి, లక్ష్మారెడ్డి, యాదగిరి, నగేశ్, మరియు హుస్నా బాద్ కానిస్టేబుల్ నరేశ్ లను సిపి రష్మిపేరుమాళ్ అభినం దించారు. ఈ సందర్భంగా ఎసిపి సదానందం మా ట్లా డుతూ పట్టణంలోగాని వ్యాపార కేంద్రాల్లోగాని ఇం ట్లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.


## దేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత రాజీవ్‌గాంధీదే

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం



ప్రజాపక్షం/ సిద్దిపేట : భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని సిద్దిపేట కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురు వారం ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట శివారు పొన్నా లలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం, జిల్లా ఆర్టీఏ సభ్యుడు సూర్యవర్మ, కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1984 నుండి 1989 వరకు దేశానికి ప్రధానిగా వ్యవహరించిన రాజీవ్ గాంధీ దేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసినటు తెలి పారు. చిన్న వయస్సులో దేశ ప్రధాని పదవి చేపట్టి రికార్డు సృష్టించినట్లు తెలిపారు. దేశంలోకంప్యూటరైజేషన్, టెలిక మ్యూనికేషన్ విప్లవం ఘతన రాజీవ్‌గాంధీకే చెందుతుంద న్నారు. విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించి నట్లు తెలిపారు. శ్రీలంక, సోవియట్ యూనియ న్లతో సంబంధాలు మెరు గుపర్చాటానికి కృషిచేసి నట్లు తెలిపారు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు తెలిపారు. రాజీవ్‌గాంధీ యువతకు 18 ఏండ్లకే ఓటు హక్కును కల్పిం చినట్లు తెలిపారు. దేశాభివృద్ధిలో రాజీవ్ గాంధీ ముఖ్య పాత్ర నిర్వహించారన్నారు. దేశం కోసం తన ప్రాణాలను సైతం అర్పించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మంద పాండు, సదాశివరెడ్డి, దేవయ్య, బాబు, రమేష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరికొయ్యలకు నిప్పు పెడితే రైతులకు నష్టం



ప్రజాపక్షం/శివ్వంపేట : రైతులు వారి పొలాలలోని వరి కొయ్యలకు నిప్పు పెడితే భూమిలోని భూసారం తగ్గి రైతు లకు నష్టం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి లావణ్య అన్నారు. గురువారం ఏట మాట్లాడుతూ వరికొ య్యలను కాల్చడం వల్ల భూసారం కోల్పోతుందని, భూమికి ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. ముఖ్యంగా నత్రజని, పాస్ఫరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుందని, పంటలకు ఉపయోగపడే సూక్ష్మ జీ వులు, రైతుమిత్ర పురుగుల నశిస్తాయని పేర్కొన్నారు. దీంతో పంట వేస్తే 10శాతం దిగుబడి తగ్గుతుందని అన్నారు. వరికొయ్యలను కలియదున్నితే ఎకరాకు దాదా పుగా టన్నువరకు ఎరువు తయారవుతుందని రైతులు గమ నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్త రణ అధికారి మౌనిక తదితరులు ఉన్నారు.

## కుటుంబకలహాలతో వ్యక్తి ఆత్మహత్య



ప్రజాపక్షం/పాపన్నపేట: కుటుంబ కలహాలు, సంతాన లేమితో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చికోడ్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటింబికుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బోయిని పర్వయ్య, అనూ షమ్మ లకు ఇరువురు కుమారులు కాగా పెద్ద కుమారుడు సంగమేశ్వర్, చిన్న కుమారుడు సాయిబాబా (32) లు కాగా ఇరువురి కుమారులకు వివాహాలు జరుపగా చిన్న కుమారుడు సాయిబాబా పని పాట చేయ కుండా జులయిగా తిరిగుతూ సంసారం పట్టింపు లేకుండా తిరుగు తుండడం తో భార్య వాసవి తో తరచు గొడవలు చోటుచేసుకుంటుం డమే కాక సం తానం లేక పోవడం మూలంగా గొడవలు జరుగు తుండేవి. బుధవా రం భార్య భర్తల మధ్య గొడవ చేసుకోవడం తో మధ్యాహ్నం ఇంటిలోని గదిలోకి వెళ్లి గడియ వేసుకోవడం తో అను మానం వచ్చిన భార్య వాసవి, అత్త అనుషమ్మకు తెలుపడంతో ఇరు వురు వెళ్లి గడియ తీయాలని పిలిచినా పలుకకపోవడంతో పెద్ద కుమా రుడు సంగమేశ్వర్ సహాయం తో గడ్డపార తలుపులు సందు చేసుకొని చూడగా దూలనికి చీరతో ఉరి వేసుకొని ఉండడాన్ని గమనించి వెంటనే పాపన్న పేట పోలీసులకు సమాచారం అందివ్వడంతో సమా చారం అందుకున్న పాపన్న పేట పోలీసులు హుటాహుటిన సంఘ టన స్థలానికి చేరుకొని పరిశీలించి పంచనామా నిర్వహించి. మృతుడి తల్లి అనుషమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కాగా మృతుడికి భార్య వాసవి, తల్లి అనుషమ్మ ఉన్నారు.

## రైస్‌మిల్లులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



ప్రజాపక్షం/పెద్దశంకరంపేట: మండల కేంద్రంలోని రవ రాయ, సప్తగిరి, న్యూ వెంకటే శ్వర రైస్‌మిల్లులను మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా రైస్ మిల్లుల యజమానులకు పలు సూచనలు చేశారు. రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని రైతులకు ఇబ్బంది కలుగకుండా తొంద రగా లారీలను ఖాళీచేసి రైతులకు ఇబ్బందులు తొలగించాలని సూచించారు. గన్నీ బ్యాగులు లేబర్ కొరత ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలని రైస్‌మిల్లుల యజమానులకు సూచించారు. అనం తరం స్థానిక తహశీల్దార్ ప్రభుదాస్ సిద్దివినాయక, గణేష్, వీరభద్ర రైస్‌మిల్లులను సందర్శించారు.

## పామాయిల్ పంటతో రైతులకు అధిక లాభాలు



ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట : మండల కేంద్రం లోని స్థానిక రైతు వేదికలో పామా యిల్ పంట సాగుపై లివ్ పామ్ డైరెక్టర్ రంగనాయకులు రైతులకు గురువారం అవగహన సదస్సు నిర్వహిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి తప్ప నిసరిగా చేసుకోవాలని సూచించారు. పామాయిల్ పంట రైతులకు ఎంతో శ్రేయస్కరమని అన్నారు. ఈ పంటతో రైతులు ప్రభుత్వ సబ్సిడీ పొంది తక్కువ పెట్టుబడి తో దీర్ఘకాలిక ఆదాయం పొందవచ్చని తెలి పారు. చెట్లు నాటిన మూడు సంవత్సరాల వరకు అంతర పంటలుగా వేరే వాటిని సాగుచేసి లాభాలు పొందవచ్చని సూచించారు. నాలుగు సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల వరకు నిరంతర ఆదాయం ప్రతి నెలకు ఆదాయం పొందవచ్చు అని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ పంటలకు మార్కెటింగ్ సదుపాయాలు కలిపిస్తారని తెలిపారు. రైతులు అందరూ ఈ పంటపై మొగ్గు చూపాలని వివరించారు. ఈ సదస్సులో వ్యవసాయ అధికరి నాగం కృష్ణ, ఏఈఓ వినీత్ కుమార్, జాన్సన్, సుభాష్, అఖిల్, అరుణ్ , వివిధ గ్రామాల సర్పంచులు సుభాష్, మన్నే కృష్ణారెడ్డి, కవిత ప్రశాంత్ రెడ్డి, జయశీల అనంతరావు, సంతోష నరేష్, గాజు కుమార్, ఆరే వెంకట్రావు, రాజేశ్వరి సుభాష్, సువర్ణ అంజయ్య, నారాగౌడ్ రైతులు తదితరులు ఉన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: అప్పుల బాధతో మరో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నిర్మల్ నగర్‌కు చెందిన కర్రె మల్లేశం(48) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల కుటుంబ అవసరాలతో పాటు కుమార్తె వివాహం కోసం అప్పులు చేసినట్లు తెలిపారు. దీంతో ఆయన ఆర్థిక ఇబ్బందులకు గురై మానసిక వత్తిడికి గురైనట్లు తెలిపారు. వ్యవసాయం ద్వారా వచ్చిన ఆదాయంతో అప్పులు తీరకపోవడంతో తనకున్న కొంత వ్యవసాయ భూమిని విక్రయించేందుకు ప్రయత్నించగా కొనుగోలుదారులు ఎవరు రాకపోవడంతో మానసిక ఆందోళనకు గురైన ఆ రైతు గత వారం రోజుల క్రితం మద్యం సేవించిన అనంతరం పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సా అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని భార్య మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎండల తీవ్రతపై ఎస్ఐ హెచ్చరిక

ప్రజాపక్షం/గోవిందరావుపేట: తెలుగు రాష్ట్రాల్లో రోజు రోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పసర ఎస్ఐ తాజుద్దీన్ సూచించారు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4గంటల వరకు అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని హెచ్చరించారు రాబోయే రోజుల్లో 45 నుంచి 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు వడదెబ్బ నీరసం వంటి ఆరోగ్యసమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ముఖ్యంగా చిన్నారులు వృద్ధులు మధ్యాహ్న వేళల్లో బయట సంచరించకుండా చూసుకోవాలని పేర్కొన్నారు తాగునీరు ఎక్కువగా తీసుకోవడంతో పాటు అవసరమైతే మాత్రమే బయటకు వెళ్లాలని ఎస్ఐ తాజుద్దీన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సిపిఎస్ రిటైర్డ్ ఉద్యోగులకు ఇహెచ్ ఎస్ అమలు చేయాలి



ప్రజాపక్షం/పాపన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువస్తున్న నూతన ఎంప్లాయిస్ హెల్త్ స్కీం లో సిపిఎస్ రిటైర్డ్ ఉద్యోగులను మినహాయించడం హేయమైన చర్య అని తపస్ మెదక్ జిల్లా కార్యదర్శి మంగ నర్సింలు పేర్కొన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు పెన్షనర్ల కోసం ప్రతిపాదించిన నూతన ఎంప్లాయీస్ హెల్త్ స్కీం అమలులో సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) రిటైర్డ్ ఉద్యోగుల పట్ల అవలంబిస్తున్న వివక్షను వ్యతిరేకించారు. ఉద్యోగంలో ఉన్నంత కాలం మూల వేతనం నుండి 1.5 శాతం నిధులను కట్ చేసుకుని క్యాష్‌లెస్ వైద్యం అందించి, రిటైర్ అయిన మరుక్షణమే హెల్త్ కార్డులు చెల్లవనడం ఏ రకమైన న్యాయం..? అని ఆయన ప్రశ్నించారు. ఎవరికైనా వృద్ధాప్యంలోనే వైద్యం అత్యంత అవసరమన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, సీపీఎస్ రిటైర్డ్ ఉద్యోగులందరికీ నూతన హెల్త్ స్కీం కింద పూర్తి స్థాయి క్యాష్‌లెస్ వైద్యం అందేలా జీవోలో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు.

## బాల పురస్కార్‌కు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా సంక్షేమాధికారి ప్రేమలత

ప్రజాపక్షం/ములుగు: ప్రతిభావంతులైన 5 నుండి 18 సంవత్సరాలలోపు బాల బాలికల నుండి ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కోసం 2026 జులై 31వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ములుగు జిల్లా సంక్షేమాధికారి ఇ పి ప్రేమలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమాధికారి మాట్లాడుతూ ధైర్య సాహసాలు, నూతన ఆవిష్కరణలు, సామాజిక సేవ, పర్యావరణం, క్రీడలు, కళలు, సంస్కృతి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో అసమాన ప్రతిభ కనబరిచిన బాలలు ఈ అవార్డులకు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తులను పిల్లలు స్వయంగా గానీ, వారి తల్లిదండ్రులు, సంబంధీకులు, పౌరులు గానీ సమర్పించవచ్చని తెలిపారు. అలాగే పిల్లల హక్కులు, సంరక్షణ కోసం కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు కూడా అర్హులైన పిల్లల తరపున దరఖాస్తు చేయవచ్చని సూచించారు. దరఖాస్తులు కేవలం ఆన్‌లైన్ విధానంలో మాత్రమే స్వీకరిస్తారని, అర్హులైన వారు https: awards.gov.in వెబ్‌సైట్‌లో 2026 జులై 31లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం బాల రక్ష భవన్ ములుగును సంప్రదించవచ్చని లేదా 8639601782, 9440615158 ఫోన్ నంబర్లకు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రతీ భారతీయుడు హింసకు వ్యతిరేకం

### సర్పంచ్‌ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్



ప్రజాపక్షం/కొడిపల్లి : ప్రతి భారతీయుడు హింసకు వ్యతిరేకంగా ఉండాలని జిల్లా సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ పేర్కొన్నారు. గురువారం నాడు స్థానిక బస్టాండ్ ఆవరణంలో భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు, కొడిపల్లి గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ దేశ సమగ్రత, శాంతి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని దేశ వ్యాప్తంగా 'ఉగ్రవాద వ్యతిరేక దినం'గా పాటించడంతో పాటు శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని పరిరక్షించాలని అన్నారు. ప్రజల సంక్షేమమే అసలైన రాజకీయమని నమ్మిన మహానేత రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని ఆయన తెలిపారు. రాజీవ్ గాంధీ జీవితం, ఆయన ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలు నాయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ఈయన తోపాటు గ్రామ ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడ శ్రీనివాస్ గుప్తా, కొడిపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు చంద్రం కిషోర్ గౌడ్, మండల సీనియర్ నాయకులు కురుమ లక్ష్మణ్, విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు పుండరీకం గౌడ్, జిల్లా కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాగుల భూమయ్య పటేల్, నాయకులు అశోక్ నాయి, నాన్న వెంకటేశం గుప్తా, ఓబలాషి సత్యనారాయణ గౌడ్, దర్జీ చంద్రం, మాజీ వార్డ్ సభ్యులు తిరుమలేష్, వార్డు మెంబర్లు మక్బూల్, రమేష్ నాయక్, సింగూరి దేవేందర్, మురళి నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, వడ్ల శ్రీనివాస్ చారి, కార్పొరేటర్ ఎల్లం, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి

ప్రజాపక్షం /మల్లాపూర్ : భారతదేశ దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిపిన వర్ధంతి వేడుకలకు టిపిసిసి నాయకులు కృష్ణారావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు ఉన్నారు.

## అమర్‌నాథ్ అన్నదాన సేవాసమితి అధ్యక్షుడిగా నందిని శ్రీనివాస్




ప్రజాపక్షం/ సిద్దిపేట : అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి నూతన అధ్యక్షుడిగా నందిని శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో నందిని శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నందిని శ్రీనివాస్ మాట్లాడుతూ అమర్‌నాథ్ అన్నదాన సమితి సేవలను మరింత విస్తరించేందుకు కృషిచేస్తానన్నారు. అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో మంచుకొండలో అమర్‌నాథ్ యాత్రికులకు దశాబ్దంకు పైగా అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. అమర్‌నాథ్ యాత్రలో సిద్దిపేట అమర్‌నాథ్ సేవాసమితి అన్నదాన సేవలకు ఏంతో గుర్తింపు వచ్చిందన్నారు. అలాగే మట్టి వినాయక విగ్రహాల పంపకం, దసరా రోజు నర్సాపూర్ ప్రాంతాల్లో ప్రసాద వితరణ సేవలు చేపట్టినట్లు తెలిపారు. అమర్‌నాథ్ అన్నదాన సేవాసమితి సేవలను మరింత విస్తరించేందుకు కృషిచేస్తానన్నారు. తనను సంస్థ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండ సంస్థ అభివృద్ధికి తన శాయశక్తుల కృషిచేస్తానన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కాచం కాశీనాథ్, వెంకటేశ్వర్‌రావు, చిన్న, చందా వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కర్రె గుట్టలను సందర్శించిన ములుగు జిల్లా ఎస్పి

ప్రజాపక్షం/ములుగు: ములుగు జిల్లా ఎస్పి సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ఐపిఎస్ పోలీస్ అధికారులతో కలిసి వెంకటాపురం మండల పరిధిలోని కర్రె గుట్టలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మురుమూరు నుండి పాముునూరు, జల్ల, డోలీ మీదుగా తాడపాల వరకు నిర్మాణంలో ఉన్న రహదారి పనులను పరిశీలించారు. రహదారి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పకుండా పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. రహదారి నిర్మాణ పనుల నిమిత్తం, రాత్రింబవళ్ల కష్టపడి బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందితో ఎస్పి మాట్లాడి వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి మనన్ భట్, ములుగు డిఎస్పి రవీందర్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ శంకర్, వెంకటాపురం సిఐ రమేష్, వెంకటాపురం ఎస్ఐ తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా నివాళులు



ప్రజాపక్షం/గోవిందరావుపేట: భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి 35వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు మంత్రి సీతక్క గారి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి సూచనలతో గోవిందరావుపేట మండల కేంద్రంలో కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ బస్టాండ్ ఆవరణలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం గోవిందరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వెంకటకృష్ణ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు నడిపించిన దూరదృష్టి గల నాయకుడిని కొనియాడారు భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఆయన పనిచేశారని తెలిపారు దేశ ఐక్యత శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్ జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సమ్మయ్యతో పాటు పలువురు రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు ప్రజాప్రతినిధులు యువజన మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెజ్లింగ్ సెంటర్‌లో ఘనంగా ప్లే అండ్ పార్టిసిపేట్ స్పోర్ట్స్ డే



ప్రజాపక్షం/ములుగు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం యువజన, క్రీడల వారోత్సవాలలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న రెజ్లింగ్ సెంటర్‌లో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్లే అండ్ పార్టిసిపేట్ స్పోర్ట్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవ రావు ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించి 2026 సిఎం కప్ పోటీలలో పతకాలు సాధించిన క్రీడాకారులను విద్యార్థులను అభినందించి ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బి రామ్మోహన్, విద్యాశాఖ అధికారి సిద్దార్థ రెడ్డి, వివిధ క్రీడల కోచ్‌లు, క్రీడాకారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోళ్లు పూర్తి చేయాలి



ప్రజాపక్షం/ములుగు: త్వరితగతిన మొక్కజొన్న కొనుగోళ్లు పూర్తి చేయాలని ములుగు ఎస్పి సుధీర్ రామ్‌నాథ్ కేకన్ అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లా ఎస్పి సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ఐపిఎస్ వాజేడు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ధాన్యాగార నిల్వల కేంద్రాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మార్కెట్ కమిటీ అధికారులతో మాట్లాడుతూ ములుగు జిల్లాలో మొక్కజొన్న పండించిన రైతుల వద్ద నుండి త్వరితగతిన కొనుగోలు పూర్తి చేయాలని, అదేవిధంగా కొనుగోలు చేసిన మొక్కజొన్నలను మార్కెట్ గిడ్డంగులకు వెనువెంటనే తరలించాలని సూచించారు. తద్వారా అటు రైతులకు గాను ఇటు వ్యాపారస్తులకు గానీ నష్టం ఉండదని సూచించారు. మొక్కజొన్నల రవాణాకు వాహనాల కొరత ఉంటే వెంటనే స్థానిక అధికారుల సహాయం తీసుకోవాలని సూచిస్తూ, తగిన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంలో ఏటూరునాగారం ఏఎస్పి మనన్ భట్ ఐపిఎస్, ములుగు డిఎస్పి రవీందర్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ శంకర్, ఏటూరునాగారం సిఐ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను బడిలో చేర్పించాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** బడిఈడు వచ్చిన ప్రతి బిడ్డను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి పిలుపునిచ్చారు. బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల పరిధిలో అంగన్‌వాడీ టీచర్లు రెడ్డి రజిత,ఎమ్. మధుమతి,ఇతర సిబ్బందితో కలిసి గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, నాణ్యమైన విద్యను అర్హులైన పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ లక్ష్య సాధనకు సహకరించాలని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాధవి కోరారు.

## విద్యుత్ శాఖ సబ్‌స్టేషన్ ఫెన్సింగ్ స్తంభాల ధ్వంసం

**ప్రజాపక్షం/ముత్తారం:**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోలీస్ స్టేషన్ ఆవరణ వెనకాల ఉన్న టిజిఎన్‌పిడిసిఎల్ సబ్‌స్టేషన్ పరిధిలోని భూమిని ఆక్రమించి, ఫెన్సింగ్ స్తంభాలను ధ్వంసం చేసిన ముగ్గురు వ్యక్తులపై సబ్ ఇంజనీర్ సంతోష్ కుమార్ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులు విధులకు ఆటంకం కలిగిస్తూ, పోలీస్ స్టేషన్ రహదారిని సైతం ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనిసబ్ఇంజనీర్‌సంతోష్‌కుమార్‌రెడ్డికోరారు.

## 108 అంబులెన్స్‌ను ఆకస్మికంగా ఆడిట్ చేసిన అధికారి

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని 108 అంబులెన్స్‌ను తెలంగాణ ఐఎంఆర్ఐ క్వాలిటీ ఆడిట్ కంట్రోలర్ ఫయాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంబులెన్స్‌లోని అత్యవసర మందులు, వైద్య పరికరాల పనితీరు,ఆక్సిజన్ సిలిండర్లు,జిపిఎస్ ట్రాకింగ్ సిస్టమ్,వాహన పరిస్థితి,రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి,వాటి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ తనిఖీలో 108 జిల్లా కోఆర్డినేటర్ జంపాల కుమారస్వామి, ఇఎమ్‌టి ప్రశాంత్, పైలట్ రాజేందర్ ఉన్నారు.

## చెరువులో అక్రమంగా మట్టి తవ్వకం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ గ్రామ శివారులోని పెద్ద చెరువులో నుంచి అక్రమంగా మట్టిని తవ్వి తరలిస్తున్న జెసిబి,10 ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐకృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.గురువారం ప్రభుత్వ అనుమతి లేకుండా జెసిబి సాయంత్రం 10 ట్రాక్టర్లలో మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని మండల ఆర్ ఐ బాపురెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జెసిబి,ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐఎం కృష్ణసాగర్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా అక్రమంగా మట్టి తరలించిన ,తరలించడానికి ప్రయత్నించిన వారిపై చట్టరీత్య కఠిన చర్యలుతీసుకోబడునని హెచ్చరించారు.

# పల్లెల్లో మళ్లీ 'గుడుంబా' గుప్పు

**ప్రజాపక్షం/తాడ్వాయిః** రాష్ట్రంలో గుడుంబా రహిత గ్రామాలుగా బోర్డులు తిప్పిన పల్లెల్లో ఇప్పుడు మరల నాటుసారా గుప్పుమంటోంది. అదుపు చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో సారా మాఫియా మళ్లీ రెక్కలు చాచింది. ఎక్సైజ్, పోలీస్‌శాఖల తనిఖీలు నామమాత్రంగా ఉండడంతో నాటు సారా విజృంభించే అవకాశం ఉంది. సారా మహమ్మారి పల్లె గుమ్మాలను దాటి ఇళ్లలోకి చొరబడి మరల విస్తరించకముందే మొలక దశలోనే నాటు సారాను అరికట్టాలి సారా కాసే వారు ఇప్పుడు తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు గడించడం కోసం సారా మాఫియా సారా ఘాటు పెంచడానికి, త్వరగా పులియడానికి నల్లబెల్లం, కుళ్ళిన పండ్లతో పాటు అనేక రసాయనాలను సైతం వాడుతున్నారు. ఈ విషపూరిత రసాయనాల సారా తాగితే పేదల, కూలీలు కాలేయం(లివర్), కిడ్నీలు పాడై చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంది. ఇటు ఆరోగ్యాలు కూడా గుల్లవుతాయి. దట్టమైన అడవులు, వాగుల ఒడ్డున, పొలాల మధ్యలో రహస్యంగా సారా కాస్తూ ద్విచక్ర వాహనాలపై ప్యాకెట్ల క్యాన్ రూపంలో బెల్టుషాపులకు తరలిస్తున్నారు. పోలీసుల నిఘా వ్యవస్థ, ఇంటిలిజెన్స్ నెట్‌వర్క్ ఎంత బలంగా ఉంటుందో అందరికి తెలిసిందే. గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఈ సారా మహమ్మారిని మొలక దశలోనే అంతం చేయాలని మహిళలు, ప్రజలు కోరుకుంటున్నారు.



## ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఒ



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మహబూబాబాద్ పట్టణంలోని దీప్తి హాస్పిటల్, పొనుగోటి హాస్పిటల్, వెన్నెల హాస్పిటల్, వీరభద్ర హాస్పిటల్స్ ని ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగుల ప్రయోజనార్థం ప్రతి సేవకు సంబంధించిన రుసుములు, అందుబాటులో ఉన్న సౌకర్యాలను స్థానిక భాషతో పాటు ఆంగ్ల భాషలో కూడా స్పష్టంగా కనిపించే ప్రదేశంలో ప్రదర్శించాలని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, బయోమెడికల్, పొల్యూషన్, బి తదితర అవసరమైన లైసెన్సులను స్పష్టంగా కనిపించే ప్రదేశంలో ప్రదర్శించాలని తెలిపారు.అంతేకాకుండా కన్సల్టెంట్ వైద్యుల జాబితాను స్పష్టంగా కనిపించే ప్రదేశంలో ప్రదర్శించాలని అగ్నిమాపక శాఖ (112), పోలీస్ (100), అత్యవసర సేవలు (108) వంటి అత్యవసర మొబైల్ నంబర్లను సంస్థ ప్రాంగణంలో ప్రదర్శించాలని, సూచనల కోసం అవసరమైన సైన్ బోర్డులను ప్రదర్శించాలని, రిజిస్ట్రేషన్ నిబంధనలు పాటించనట్లయితే ఏ సమయంలోనైనా రిజిస్ట్రేషన్ రద్దు చేయబడుతుందని అన్నారు. స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్టు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని ,అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు పెట్టాల్సిందిగా ఆదేశించారు, అలాగే ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు దరల పట్టికను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీ మెసర్స్ కు సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని పేరుకొన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ పి ఓఎంహెచ్ఎన్ డాక్టర్ విరాజిత, లోక్య, మనోహర్ పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ 35వ వర్ధంతి

**ప్రజాపక్షం/తాడ్వాయిః** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు తాడ్వాయి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద భారత రత్న, దివంగత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశ సమగ్రత, శాంతి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు అని తెలిపారు. సమైక్యతే మన శక్తి శాంతియుత భారతమే మన లక్ష్యమని అన్నారు. రాజీవ్‌గాంధీ భారతదేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండలాధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్, సహకార సంఘం మాజీ చైర్మన్ పులి సంపత్ గౌడ్, మేడారం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ ఆరెం లచ్చు పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి జాలపు అనంత రెడ్డి, జిల్లా కార్యదర్శి ఇర్ప సునీల్ దొర, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్రకోల తిరుపతి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇప్ప నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు తాండాల శ్రీను, పల్నాటి సత్యం, పులి రవి గౌడ్, సర్పంచ్‌లు ముక్తి శ్రీనివాస్, ఇర్ప వెంకటేశ్వర్లు, తోలెం కృష్ణ, గడ్డం నాగభూషణం, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గొంది సరిత, బిసి సెల్ మండలాధ్యక్షులు యాషాడపు మల్లయ్య, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు కోడి సతీష్ కుమార్, ఉప సర్పంచ్‌లు కట్కూరి భాస్కర్‌రెడ్డి, వంగరి సదానందం, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాక రాజేందర్, సింగిల్ విండో డైరెక్టర్ జగదీష్, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు చిరంజీవి, శ్రీను, గణేష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్, నాయకులు పాల్గొన్నారు.




## ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** తెలంగాణ ప్రజానాట్య మండలి మహబూబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా అజ్మీర వేణు కీదాసు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా 23 మందితో నూతన కౌన్సిల్ ఎన్నుకున్నారు. మహబూబాబాద్ ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలలో నూతన కమిటీ ఎన్నిక గౌరవ అధ్యక్షులుగా కట్లోజు పాండురంగ చారి అధ్యక్షులు అజ్మీర వేణు జిల్లా ప్రధాన కార్యదర్శి కేదాస్ రమేష్ సహ కార్యదర్శి నీలం వెంకటేశ్వర్లు మరో సహాయ కార్యదర్శి పసునూరి జంపన్న వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నమల్ల రవీందర్ ఉపాధ్యక్షులు కొంపెల్లి శ్రీరాములు, కోశాధికారి పులి యాకయ్య పిడుగు రామ్మూర్తి సుధాకర్ సారీహరన్ వీరన్న చెట్టబోయిన యాకన్న పద్మ అలీమా కేదాస్ కీర్తన వీరవెల్లి రవి సాంబలక్ష్మి వెంకటమ్మ సరిత వెలుగు శ్రావణ్ లాదల్ల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

మహబూబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డు కన్నన్న కాలనీకి చెందిన కేదాసు రమేష్ అనేక ఏళ్లుగా పార్టీ మరియు ప్రజానాట్యమండలిలో పనిచేస్తూ తెలంగాణ ఉద్యమంలో ధూంధాం కార్యక్రమాలు తన గలం ద్వారా ఉద్యమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అజ్మీర వేణు కే దాసు రమేష్ లు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యమకారుల కమిటీ ఏర్పాటు చారిత్రక నిర్ణయం

రెడ్డి సంధ్యారెడ్డి




**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా కో కన్వీనర్ రెడ్డి సంధ్యారెడ్డి నేర్కొన్నారు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాలమయాపన లేకుండా వెంటనే అమలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు పసర గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి అలాగే ఉద్యమకారుల ఉన్నతస్థాయి కమిటీ సభ్యులకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ కేశవరావు సభ్యులు పొన్నం ప్రభకర్ ప్రొఫెసర్ కోదండరాం తదితరులను అభినందించారు గత కొన్నేళ్లుగా ఉద్యమకారులు చేసిన పోరాటల ఫలితంగా ఈ కమిటీ ఏర్పాటు సాధ్యమైందని సంధ్యారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యమకారులు మహిళా నాయకులు పాల్గొన్నారు.

## బిసి కులగణన వ్యతిరేకులకు 'సుప్రీం' తీర్పు చెంపపెట్టు

వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** భారతదేశ జాతీయ జనగణనలో బీసీ కులగణన చేపట్టవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, సుప్రీంకోర్టు తీర్పు కులగణన వ్యతిరేకులకు చెంపపెట్టు లాంటిదని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ సుప్రీంకోర్టు తీర్పుపై గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో స్పందించారు. దేశవ్యాప్తంగా బీసీ జనాభాను లెక్కించాలని, దేశ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు దక్కాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్నామని, ఆ పోరాటాల ఫలితమే సుప్రీంకోర్టు బీసీల వైపు తీర్పునిచ్చిందని తెలిపారు. దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని ఢిల్లీ కేంద్రంగా హామీనిచ్చిన కేంద్ర ప్రభుత్వం బీసీలకు పచ్చి మోసం చేయాలని చూసిందని మండిపడ్డారు. సుప్రీంకోర్టు తీర్పుతోనైనా కేంద్ర ప్రభుత్వం తమ మనసును మార్చుకొని ప్రస్తుతం మొదటి దఫా జరుగుతున్న కుటుంబాల లెక్కింపులో బీసీ కుటుంబాల లెక్కింపును చేపట్టాలని వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీ జనాభా లెక్కలను సుప్రీంకోర్టు సమర్థించినందుకు యావత్ బీసీ సమాజం తరఫున సుప్రీంకోర్టుకు వేణుగోపాల్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయ కౌన్సిల్ మెంబర్‌గా మోట పలుకుల రమేష్ ఎన్నిక

హర్షం వ్యక్తం చేసిన ఎఐటియుసి నాయకులు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఇటీవలే ఒడిశా రాష్ట్రంలోని పూరీ నగరంలో ఇండియన్ మైన్ వర్కర్స్ ఫడరేషన్ (ఐఎండబ్ల్యూఎఫ్)14వ జాతీయ మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మహాసభల్లో (ఐఎండబ్ల్యూఎఫ్) జాతీయ కౌన్సిల్ మెంబర్ గా భూపాలపల్లి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ మోటాపలుకుల రమేష్ ఎన్నికయ్యారు. జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం నుండి భూపాలపల్లి బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్ జాతీయ కౌన్సిల్ గా ఎన్నిక కావడం పట్ల భూపాలపల్లి ఏఐటియుసి నాయకత్వం హర్షం వ్యక్తం చేశారు. మోట పలుకుల రమేష్ సింగరేణి సమస్యలపై నిత్యం పోరాడుతూ అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించిన నాయకుడిగా మంచి గుర్తింపు ఉంది. రాబోయే రోజుల్లో సింగరేణి కార్మిక సమస్యలపై మరింత పోరాటం చేయాలని ఏఐటీయూసీ నాయకులు ఆకాంక్షించారు. నీ మహాసభల్లో ఆసిఫ్ పాషా, కరీముల్లా, పి.శ్రీనివాస్, డి.శ్రీనివాస్, అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

# లోకేశ్వరంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



ప్రజాపక్షం / లోకేశ్వరం : లోకేశ్వరం మండల కేంద్రంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ముథోల్ నియోజక వర్గ ఇంచార్జి మాజీ శాసన సభ్యులు బోస్లే నారాయణ రావు పటేల్ ఆదేశానుసారం వారికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా పునాది వేశారని ఆయన చేసిన మరిన్నీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డం సుదర్శన్ రెడ్డి, మండల కేంద్ర సర్పంచ్ దార్వాడి కపిల్, పి.ఏ.సి.ఎస్. డైరెక్టర్ సుధీర్ రెడ్డి, నియోజవర్గ యూత్ అధ్యక్షులు షఫీ, మాజీ యూత్ అధ్యక్షులు విజయ్‌రావు, ఎస్సీ సెల్ అద్యక్షులు మోడం నరేష్, రమేష్ గౌడ్ ప్రవీణ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భీమ్‌గల్: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలను మరువలేనివని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెల లక్ష్మణ్, పట్టణ అధ్యక్షులు పర్స అనంతరావు అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు వెనుకబడిన వర్గాల కోసం ఎంతో కృషి చేశారన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్‌గాంధీ అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

ప్రజాపక్షం/బాల్కొండ : మండలకేంద్రానికి చెందిన భోజగోళ్ల లింగం కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా అతనికి ఇద్దరు ఆడపిల్లలు చిన్నవయస్సు వారు కావటంతో 199798 ఎస్సెస్సీ బ్యాచ్ స్నేహితులందరూ కలిసి రూ.40 వేలు జమ చేసి పిల్లల పేరిట కార్యాలయంలో ఒకరికి 20 వేల చొప్పున ఇద్దరికి 40 వేలు అందజేశామన్నారు. మానవత్వంతో తోటి స్నేహితుని కుటుంబానికి బాసటగా నిలిచిన 199798 బ్యాచ్ మిత్రులను స్థానికులు అభినందించారు. లింగం కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఆర్థికంగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో 199798 బ్యాచ్ స్నేహితులు అంబటి నవీన్, రాజ్‌కుమార్, రాజేశ్వర్, భూమేష్ పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ యువకులు



ప్రజాపక్షం/మందమర్రి: మందమర్రి పట్టణంలో గంజాయి సేవిస్తూ అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురు యువకులను పోలీసులు పట్టుకుని, కోర్టు ఆదేశాల మేరకు 15 రోజుల పాటు పునరావాస కేంద్రానికి తరలించారు. మందమర్రి సబ్‌ఇన్స్పెక్టర్ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం ఆయన తన సిబ్బందితో కలిసి పట్టణ పరిధిలో సాధారణ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుండగా, పోలీసులను గమనించిన వెంటనే పారిపోవడానికి ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీస్ సిబ్బంది వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా గంజాయి సేవించినట్లు అంగీకరించారు. నిందితులను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లు వైద్యులు ధృవీకరించారు. దీంతో వారిని స్థానిక న్యాయస్థానంలో హాజరుపరచగా కేసు వివరాలను పరిశీలించిన న్యాయమూర్తి నలుగురు నిందితులను 15 రోజుల పాటు డీఅడిక్షన్ కేంద్రానికి తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. గంజాయి సేవించిన వారిని గుర్తించి పట్టుకోవడంలో చురుకుగా వ్యవహరించిన ఎస్ఐ నరేష్‌ను, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. సమాజంలో మత్తు పదార్థాల వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది మహేష్, చైతన్య పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరికి చూపు



ప్రజాపక్షం / మందమర్రి : మరణించిన తర్వాత కూడా తన కళ్ల ద్వారా మరొకరి జీవితాల్లో వెలుగులు నింపిన ఘటన మందమర్రి పట్టణంలో చోటుచేసుకుంది. మందమర్రి పట్టణంలోని యాపల్ ప్రాంతానికి చెందిన చర్లపల్లి భారతి(73) జీర్ణ సంబంధిత చిన్నపేగు వ్యాధితో కొద్ది రోజులుగా బాధపడుతూ హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గురువారం కన్నుమూశారు. భారతి మరణ వార్తతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయినా, ఆమె కళ్ల ద్వారా మరొకరికి చూపు ఇవ్వాలనే గొప్ప నిర్ణయం తీసుకున్నారు. వెంటనే సరోజినీ దేవి కంటి ఆసుపత్రి వైద్యులను సంప్రదించి ఆమె నేత్రాలను దానం చేశారు. కుటుంబ సభ్యుల ఈ మహోన్నత నిర్ణయంతో ఇద్దరు దృష్టి లోపం ఉన్న వ్యక్తులకు కొత్త జీవిత వెలుగులు అందనున్నాయి. భారతి భర్త చర్లపల్లి రామస్వామి గతంలో సింగరేణిలో సుమారు 30 సంవత్సరాలు సేవలందించి పదవీ విరమణ పొందారు. ఇదే తేదీన రెండు సంవత్సరాల క్రితం ఆయన మరణించడం కుటుంబాన్ని మరింత విషాదంలోకి నెట్టింది. అయితే ఆ బాధను మానవతా సేవగా మలిచిన కుటుంబ సభ్యులు నేత్రదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. మరణానంతరం కూడా మనిషి మరో జీవితానికి వెలుగు కావచ్చు అనే సందేశాన్ని చర్లపల్లి కుటుంబం తమ కార్యంతో చాటిచెప్పిందని స్థానికులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో భారతి కుమారులు, కుమార్తెలు, కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలి

## జాతీయ హరిత దళం కోఆర్డినేటర్ కటుకము మధుకర్



ప్రజాపక్షం / కాగజ్ నగర్ : ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని జాతీయ హరిత దళం కోఆర్డినేటర్ కటుకము మధుకర్ పిలుపునిచ్చారు. కాగజ్ నగర్ మండలం ఈజ్గాం నెంబర్ 3లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ హరిత దళం ఆధ్వర్యంలో పర్యావరణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల కేన్సర్ వంటి అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, ప్లాస్టిక్కు బదులుగా పర్యావరణహిత వస్తువులను వినియోగించుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు చిత్రలేఖనం, నృత్య పోటీలు నిర్వహించగా వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. నృత్య పోటీలలో ప్రతిభ కనబరిచిన మహి మండల్, హన్సిక సింగ్, తనుశ్రీ మండల్, పాయల్ దాస్లకు, చిత్రలేఖనంలో ప్రత్యేక ప్రతిభ చూపిన సంజనా మండల్కు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. డి పూర్ణిమ ఇన్‌చార్జిగా వ్యవహరించగా సిఆర్ పి రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కులగణనపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

## సుప్రీంకోర్టు తీర్పుతోనైనా కేంద్ర ఒబిసి కుటుంబాలను లెక్కించాలి

ప్రజాపక్షం/నిజామాబాద్ : జాతీయ జనగణనలో బీసీ కులగణన చేపట్టవచ్చని సుప్రీంకోర్టు నిన్న ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, సుప్రీంకోర్టు తీర్పు కులగణన వ్యతిరేకులకు చెంప పెట్టు లాంటిదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ అన్నారు. ఈ రోజు సుప్రీం కోర్టు బీసీ కులం చేయాలని ఇచ్చిన తీర్పుకు ముఖ్య కారణం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పోరాట ఫలితమేనన్నారు.బీసీ జనాభా లెక్కలను సుప్రీంకోర్టు సమర్థించినందుకు సుప్రీం కోర్టు ప్రత్యేక ధన్యవాదాలు అని నగర అధ్యక్షులు దేవేందర్ అన్నారు.సమావేశంలో సుధాకర్‌తో పాటు దేవేందర్, రవీందర్, వినోద్‌కుమార్, శంకర్, సాయిబసవ, చంద్రకాంత్, శ్రీలత, అజయ్, విజయ్, లక్ష్మణ్‌గౌడ్, సురేందర్, గంగాధర్ పాల్గొన్నారు.

# హొన్నాజీపేట్ సొసైటీలో జీలుగ విత్తనాల పంపిణీ

ప్రజాపక్షం/నిజామాబాద్ : రైతులు జీలుగ, జనుము విత్తనాలు పంపిణీ సద్వినియోగం చేసుకోవాలని ఏఓ వెంకటేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్న బాల్‌రాజ్ అన్నారు. గురువారం హొన్నాజీపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జీలుగ విత్తనాలు పంపిణీని సొసైటీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, సీఈఓ గంగానర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏఓ వెంకటేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నబాల్‌రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు 50శాతం సబ్సిడీతో అందజేస్తున్న జీలుగ, జనుమును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ధర్పల్లి సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, డైరెక్టర్లు సుభాష్‌రెడ్డి, నరేందర్, మోహన్‌రెడ్డి, మోహన్, రాజేందర్ పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందు నాయక్



ప్రజాపక్షం/జన్నారం : భారతదేశాన్ని ఆధునిక యుగం వైపు నడిపించడంలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు నందు నాయక్ పేర్కొన్నారు. జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెలికమ్యూనికేషన్ రంగ విప్లవానికి, సమాచార సాంకేతిక రంగ అభివృద్ధికి రాజీవ్ గాంధీ మార్గం సుగమం చేశారని కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన దార్శనిక నాయకుడని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లక్ష్మీ నారాయణ, పట్టణ అధ్యక్షులు మంద రాజేష్, మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాకాల రాంచందర్‌ను పరామర్శించిన ఉప్ప కృష్ణంరాజు



ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ : పాకాల ఫౌండేషన్ చైర్మన్ పాకాల రాంచందర్ నానమ్మ శతాధిక వృద్ధురాలు పాకాల రాజవ్వ 106 ఇటీవల స్వర్గస్తురాలైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు, బిసి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు గురువారం పాకాల రాంచందర్‌ను స్వయంగా కలిసి పరామర్శించారు. ప్రతి వేసవి కాలంలో రాంచందర్ ఆధ్వర్యంలో స్వయంగా అంబలి పంపిణీ చేసి పాకాల అంబలి కేంద్రం వద్ద ఈ బేటి జరిగింది. రాజవ్వ గారి పవిత్ర ఆత్మకు శాంతి లభించాలని, భగవంతున్ని దయతో ఆమెకు సద్గతులు ప్రాప్తించాలని డాక్టర్ ఉప్పు కృష్ణం రాజు ఆకాంక్షించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు తన గాఢ సానుభూతిని తెలియజేశారు. డాక్టర్ ఉప్పు కృష్ణంరాజుతో పాటు తోట సత్యనారాయణ, తెలంగాణ ఉద్యమకారులు నవీన్, నర్సయ్య, ఆనంద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్ లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో చోరీ

ప్రజాపక్షం / లోకేశ్వరం : లోకేశ్వరం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో లక్ష్మీ నర్సింహాస్వామి ఆలయంలో దాదాపు ఒంటిగంట 30 నిమిషాల సమయంలో గుర్తుతెలియని దుండగులు ఆలయంలో చోరీ చేశారు. ఆలయ కమిటీ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక లోకేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. లక్ష్మీ నర్సింహాస్వామి ఆలయానికి సిఐ రవీందర్ నాయక్ మరియు ఎస్.ఐ. పరిశీలించగా ఆలయ చైర్మెన్ 50 తులాలు వెండి మూడు గ్రాముల బంగారు చోరీ జరిగిందని తెలిపారు. సిఐ, ఎస్.ఐ. చొరవతో క్లూస్‌టీం తెప్పించడం జరిగిందని కేసు దర్యాప్తు చేపడుతామని నిందుతులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

